క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



వర్సిటీ ఆవరణలో మొక్క నాటుతున్న వీసీ రజిని

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ కె.ఆర్.రజిని అన్నారు. వర్సిటీ ఆవరణలో జాతీయ సేవా పథకంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. రిజిస్ట్రార్ పి.సుజాత, ప్రిన్సిపాల్ ఎం.అనురాధ, చీఫ్ వార్డెన్ ఎస్.లోకేశ్వరి పాల్గొన్నారు.

ఎంపీ కలిశెట్టిని కలిసిన బీజేపీ నాయకులు



ఎంపీని అభినందిస్తున్న బీజేపీ నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పార్లమెంటు సభ్యులగా ప్రమాణ స్వీకారం చేసి రణస్థలం విచ్చేసిన సందర్భంగా బీజేపీ నాయకులు, మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సనపల బాలకృష్ణ సోమవారం కలిశారు. ఎంపీగా ఎన్నికై శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తిగా గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. ఎంపీని కలిసిన వారిలో బీజేపీ నాయకులు శంకరరావు, భవాని ఉన్నారు.

పరామర్శ..



భద్రయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని నగర్పాలెం గ్రామానికి చెందిన కలిశెట్టి భద్రయ్య తల్లి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబానికి ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సోమవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎఫ్ఎస్‌సీఎస్ మాజీ చైర్మన్ కరిమజ్జి భాస్కరరావు, ఎంపీటీసీ కరిమజ్జి రమణ, నాయకులు రెడ్డి రాము, కెల్ల ఆదినారాయణ, పిన్నింటి సత్యంనాయుడు తదితరులు ఉన్నారు.

పుస్తకాల విక్రయాల గది సీజ్



పుస్తకాల గదిని సీజ్ చేస్తున్న ఎంఈవో, ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ పట్టణంలోని జేవై పాఠశాల యాజమాన్యం అక్రమంగా పుస్తకాలను విక్రయిస్తోందని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఎంఈవో కృష్ణకు ఫిర్యాదు చేసినట్టు సోమవారం చెప్పారు. దీంతో ఎంఈవో పాఠశాలను పరిశీలించి పాఠశాల గదుల్లో విక్రయానికి సిద్ధంగా ఉన్నటువంటి పుస్తకాలు గదిని సీజ్ చేసినట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చందు, హరీష్‌లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సంతోష్ ఉన్నారు.

చారిత్రక స్థలాలను సంరక్షిద్దాం



వృక్షాన్ని పరిశీలిస్తున్న ఇంటాక్ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లాలోని చారిత్రక స్థలాలను సంరక్షిద్దాం, గత చరిత్రను వర్తమాన సమాజానికి తెలుపుదాం అని ఇంటాక్ ప్రతినిధులు అన్నారు. నగరానికి దగ్గరలో ఉన్న దూసి రైల్వే స్టేషన్ వద్ద 1942 జూలై 8న మహాత్మాగాంధీ నాటిన మొక్క నేడు మహావృక్షం అయిందని ఇంటాక్ శ్రీకాకుళం ప్రతినిధులు అన్నారు. ఈ స్థలాన్ని గాంధీ స్మారక ప్రదేశంగా రూపు దిద్దుతామని ఇంటాక్ కన్వీనర్ నూక సన్యాసిరావు అన్నారు. సోమవారం ఉదయం దూసి రైల్వే స్టేషన్ వద్ద ఇంటాక్ సభ్యులు సదరు వృక్షాన్ని పరిశీలించారు. ఈ స్థలాన్ని స్మారక స్థలంగా గుర్తించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించినట్లు సభ్యులు తెలిపారు. ఇంటాక్ అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథంనాయుడు, సీనియర్ ఇంటాక్ సభ్యులు పొన్నాడ రవికుమార్, కొమ్ము రమణమూర్తి ఉన్నారు.

శ్రీకాకుళం జీటీరోడ్డులో ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పార్టీ శ్రేణులు



వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి



శ్రీకాకుళంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న కృష్ణదాస్ తదితరులు



శ్రీకాకుళం అర్బన్: వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

- వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ నేతల దాడులు సరికాదు
- పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం
- వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం రాష్ట్రానికి తీరని లోటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్ ఆకస్మిక మరణం ఓ శాపంలా మారిందన్నారు. వైఎస్సార్ 75వ జయంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి కృష్ణదాస్ వైఎస్సార్ కూడలి (ఏడురోడ్ల) కూడలి వరకు ర్యాలీగా వెళ్లారు. అక్కడ ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జలయజ్ఞం ద్వారా రైతు బాంధవుడిగా, 108 వాహనాల ద్వారా ప్రాణదాతగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్యాసంస్కర్తగా, పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తండ్రి ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019–24 మధ్యకాలంలో ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పారదర్శక పాలన అందజేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రజా ప్రయోజనకర పాలన అందించకుండా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులే లక్ష్యంగా దాడులు చేయడం, విధ్వంసాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా నిలిచి దాడులను ప్రతిఘటిస్తామని, దాడులను తిప్పి కొట్టే కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. కార్యకర్తల కష్టంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందని.. వారిని గౌరవించుకుంటూ ముందుకు వెళ్తామని భరోసా ఇచ్చారు. శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి పేదవాడి గుండెల్లో వైఎస్సార్ సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మూలపేట పోర్టు, కిడ్నీ రిసెర్చ్ సెంటర్, ఫిషింగ్‌హార్బర్లు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. టీడీపీ నేతలు అవకాశం ఉంటే అభివృద్ధి చేయాలి తప్పితే పేదలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో పలుకార్పొరేషన్ల మాజీ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, దుంపల లక్ష్మణరావు, కరిమి రాజేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి పద్మావతి, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.వి.స్వరూప్, పార్టీ నాయుకులు సాధు వైకుంఠరావు, పొన్నాడ రుషి, ఎన్ని ధనుంజయరావు, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, అంబటి శ్రీనివాసరావు, పీస శ్రీహరి, పీస గోపి, మూకల్ల తాతబాబు, మండవిల్లి రవి, ఎం.ఎ.రఫీ, ఎచ్చెర్ల శ్రీధర్, జె.ఎం.శ్రీనివాస్, టి.కామేశ్వరి, గుంట జ్యోతి, గంగు శారద, ఎండ రమేష్, వానపల్లి రమేష్, రుప్ప శేషగిరి, బుక్కూరు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నది దివంగత వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ట దామోదరరావు అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. న్యాయవాదులు తంగి సాయి వంశీ, విజయ కుమార్ రాజ్, గురుమూర్తి, అగతమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.



జి.సిగడాం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: కార్మికులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

శ్రీకాకుళం అర్బన్: బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి అని డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక బెహరా మానసిక వికాస కేంద్రంలో విద్యార్థులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశెట్టి గోవింద మల్లిబాబు, రెల్ల సురేష్, చింతాడ దిలీప్, కె.ప్రసాద్, పి.వెంకట్రావు, కూరాకుల వెంకటరావు, రవికుమార్, పేడాడ సూర్యనారాయణ, డి.వెంకట్రావు, టి.వినాయకరావు, ఎం.అప్పన్న, జి.అప్పారావు పాల్గొన్నారు.

రణస్థలంలో..

రణస్థలం: పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహనీయుడు దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జే.ఆర్.పురం పాత పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో, పైడిభీమవరంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రణస్థలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ, 108, ఉచిత విద్యుత్, ఫీజురీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. పైడిభీమవరంలో పేదలకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. రణస్థలం సామాజిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, పైడి శ్రీనివాసరావు, కిల్లారి రమణ, గొర్లె తిరుపతినాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జి.సిగడాం మండలంలో..

జి.సిగడాం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సర్వేశ్వరపురం కూడలి వద్ద సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. రాజన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, అబోతుల జగన్నాథం, కన్వీనర్ డోల వెంకటరమణ, సర్పంచ్‌లు చందక సతీష్, కుమరాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల మండలంలో..

ఎచ్చెర్ల క్యాంపస్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని మండలంలోని పలుచోట్ల సోమవారం నిర్వహించారు. కుశాలపురం కూడలి బైపాస్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రగతికి ఆయన చేసిన సేవలు, ప్రగతిని స్మరించుకున్నారు. పొన్నాడ గ్రామంలోని వైఎస్సార్‌సీపీ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. కార్మికులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సనపల నారాయణరావు, జరుగుళ్ల శంకరరావు, డొంక వెంకటరమణ, గురుగుబెల్లి నర్సింగరావు, గుండ రవి, డొంక వెంకటరమణ, వెంకన్నగారి శ్రీను, బోర సాయిరాం, నేతింటి నీలం తదితరులు పాల్గొన్నారు.

లావేరు మండలంలో..

ఎచ్చెర్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని లావేరు మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మురపాక, బెజ్జిపురం, లావేరు తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, బాలి శ్రీనివాసనాయుడు, పెయ్యల లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రణస్థలం: జే.ఆర్.పురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, నాయకులు

పేదల పెన్నిధి వైఎస్సార్

గార: పేదల పెన్నిధి వైఎస్సార్ అని ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాన్ని మండల కేంద్రం గార వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీస గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణమూర్తి, ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, పుల్లటి నాగేశ్వరరావు, తాన్నె అప్పలరాజు, వమరవల్లి ఉదయభాస్కరరావు, గంగు రామారావు, శిమ్మ ధర్మరాజు పాల్గొన్నారు.అలాగే మేజర్ పంచాయతీ శ్రీకూర్మంలోని మార్కెట్‌వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి సీనియర్ నాయకులు బరాటం నాగేశ్వరరావు పూలమాలలు నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యులు అందవరపు బాలకృష్ణమూర్తి, ఊట అప్పలనాయుడు, కొరమాన మనెమ్మ, బరాటం నాగరాజు, పల్ల పెంటయ్య, పల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కొర్ని మిల్లు జంక్షన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



గారలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ చిత్రపటానికి నివాళలర్పిస్తున్న న్యాయవాదులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రణస్థలం: రణస్థలం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పార్టీ జిల్లా కార్యదర్శి సాయికుమార్



ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాకలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రైతుబజారులో కందిపప్పు విక్రయాలు ప్రారంభం



కందిపప్పు విక్రయ కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సామాన్యులకు ఊరటనిచ్చేలా కందిపప్పును సబ్సిడీ ధరకు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఇల్లిసిపురం రైతు బజార్లో సబ్సిడీ ధర రూ. 160కే కందిపప్పు విక్రయ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరల నుంచి సామాన్యుడికి ఊరట కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో 200 రూపాయల వరకు ఉన్న కందిపప్పును సబ్సిడీపై 160 రూపాయలకు విక్రయిస్తున్నామన్నారు. దీని కోసం పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైతు బజార్ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణను అరికట్టాలని ధర్నా



జెడ్పీ వద్ద ధర్నా చేస్తున్న బొంతలకోడూరు గ్రామస్తులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఎచ్చెర్ల మండలం బొంతలకోడూరు గ్రామంలోని సర్వేనంబర్ 39 పరిధిలో ఉన్న మల్లిపెద్దివాని కోనేరును కొంతమంది ఆక్రమిస్తున్నారని.. దీన్ని అరికట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఆక్రమణలను అరికట్టి కోనేరులో ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి పనులు చేయించి రైతులకు మేలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులంతా కొంత నగదును వెచ్చించి ఇప్పటికే గట్లను బాగు చేయించామన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కార్మికులపై రాజకీయ ఒత్తిడి తగదు

- ఏఐటీయూసీ నాయకులు తిరుపతిరావు



నిరసన తెలియజేస్తున్న కార్మికులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులపై స్థానిక రాజకీయ నాయకులు ఒత్తిడి చేయడం తగదని ఏఐటీయూసీ అనుబంధ సంఘ గౌరవ అధ్యక్షులు టి.తిరుపతిరావు అన్నారు. నాయకుల ఒత్తిడిని నిరసిస్తూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని, పర్మినెంట్ కార్మికుల ఇంక్రిమెంట్లు సకాలంలో అందించాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, విలీన పంచాయతీ కార్మికులందరికీ 'ఈ' డివిజన్ ఏర్పాటు చేయాలని, కార్మికులందరికీ ప్రమాద బీమా వర్తింపజేయాలన్నారు. జనాభా విస్తీర్ణం ప్రాతిపాదించిన కార్మికుల సంఖ్య పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐలో ఉన్నటువంటి సాంకేతిక లోపాలను సరిచేసి అకౌంట్‌లో డబ్బులు జమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. నిరసన కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.వేణుగోపాల్, కళ్యాణి, అప్పలరాజు, ఎన్.పార్థసారథి, ఆర్.గణేష్, ఆర్.జి.పెద్దమని, జె.గురుమూర్తి, అరుగుల రమణ, సోగ్గాడు, సీతమ్మ, సూర్యకళ, మంగ వేణి పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: మండలంలోని కేశవరావుపేట గ్రామానికి చెందిన బాలిక గత రెండు రోజుల నుంచి కనిపించటంలేదని తండ్రి సోమవారం ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆనందపురంలో పశు వైద్య శిబిరం

జి.సిగడాం: మండలంలోని ఆనందపురం ఆర్‌బీకే పరిధిలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మూగజీవాలకు తనిఖీలు చేసి మందులు అందించారు. వైద్య సిబ్బంది బాలి లక్ష్మనాయుడు, వ్యవసాయశాఖ క్షేత్ర స్థాయి అధికారి ముంతా హేమంత్‌కుమార్ సమక్షంలో వైద్య శిబిరం నిర్వహించారు.